శంకుస్థాపనలకే పరిమితమా!

- గత అసెంబ్లీ ఎన్నికల ముందు పలు గ్రామాల్లో శిలాఫలకాలు
- నేటికీ ప్రారంభం కాని పనులు
- తీవ్ర నిరాశలో మునుగోడు ప్రాంత ప్రజలు

మునుగోడు: తమ గ్రామానికి పక్కా రోడ్డు నిర్మిస్తే బాగుండని మునుగోడు మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత అయినా తమ గ్రామానికి రోడ్డు వస్తుందని ఆశపడ్డారు. కానీ అప్పటి ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు పనులు చేయకుండా తీరా పదవీ కాలం ముగిసే సమయానికి పక్కా రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినది. ఎన్నికలు రెండు నెలల్లో జరుగుతాయనగా అప్పటి మునుగోడు ఎమ్మెల్యే ఆగమేఘాల మీద పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. కానీ ఆ పనులు నేటికీ ఏ ఒక్క గ్రామంలో కూడా చేపట్టలేదు. కేవలం అవి శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి.

31 రోడ్లకు రూ.58.33 లక్షలు మంజూరు..

మునుగోడు సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో 31 రోడ్ల నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.58.33 లక్షల సీఆర్ఆర్ నిధులు గత ఏడాది జూలై మాసంలో మంజూరు చేసింది. ఆ నిధులతో 63.03 కిలో మీటర్ల రోడ్లు నిర్మించాల్సి ఉంది. ఆ పనులు చేసేందుకు ఆగస్టు మాసంలో అధికారులు టెండర్లను పిలిచారు. ముగ్గురు కాంట్రాక్టర్లు మునుగోడు మండలంలోని 14 రోడ్లు, చండూరు-9, నాంపల్లి-4, మర్రిగూడ-3 రోడ్ల పనులను దక్కించుకున్నారు. కానీ ఆ టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నేటికీ అగ్రిమెంట్ చేసుకోలేదని తెలిసింది.



తాళ్లవెల్లంల ఎక్స్‌రోడ్డు వరకు రహదారి పనులు ప్రారంభించిన అప్పటి ఎమ్మెల్యే కూసుకుంట్ల (ఫైల్)

ఆగమేఘాల మీద పనులు ప్రారంభించిన అప్పటి ఎమ్మెల్యే..

మునుగోడు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ గ్రామాలకు మంజూరైన బీటీ రోడ్డు పనులకు అప్పటి ఎమ్మెల్యే గత ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో ఆగమేఘాల మీద శంకుస్థాపన చేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కానీ ఆ పనులు నేటికీ మొదలు పెట్టకపోవడంతో తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ప్రధానంగా మునుగోడు మండలంలోని గుండ్లోరిగూడెం, గంగోరిగూడెం, చండూరు మండలంలోని జోగుగూడెం, పడమటితాళ్ల, సొప్పరివారిగూడెం, శేరిగూడెం, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల ప్రజలు తీవ్ర నిరాశ చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని తమ గ్రామాలకు మంజూరైన రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతున్నారు.

రోడ్డు పనులను ప్రారంభించాలి



మా గ్రామానికి బీటీ రోడ్డు లేకపోవడంతో రోడ్డు వేయించాలని ఎంతో కాలంగా ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకున్నాం. గత ఎన్నికల సమయంలో రోడ్డు నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కానీ నేటికీ పనులు మొదలు పెట్టలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనులు ప్రారంభించాలి.

– జంగిలి నాగరాజు, గుండ్లోరిగూడెం

ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపాం

సీఆర్ఆర్ నిధుల నుంచి 31 పనులకు రూ.58.33 లక్షల నిధులు 2023 జూలై మాసంలో మంజూరయ్యాయి. ఆ పనులకు టెండర్ కూడా పిలిచాం. 2024 ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడంతో ప్రభుత్వ అనుమతి కోసం తిరిగి ప్రతిపాదనలు పంపాం. అనుమతి ఇచ్చిన వెంటనే కాంట్రాక్టర్‌తో అగ్రిమెంట్ చేయించుకుని పనులు ప్రారంభిస్తాం. 10, 15 రోజుల్లో అనుమతి వచ్చే ఆకాశం ఉంది.

– డి.రఘుపతి, డీఈ మునుగోడు

మెగా జాబ్ మేళాకు తరలివచ్చిన నిరుద్యోగులు



నియామక పత్రం అందజేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



జాబ్ మేళాకు తరలివచ్చిన నిరుద్యోగులు

నకిరేకల్ : ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రతి పేద విద్యార్థికి అండగా ఉండడమే తమ లక్ష్యమన్నారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలో భాగంగా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతిఏటా జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరావు, పూజర్ల శంభయ్య, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, కన్సల్టెన్సీ ప్రతినిధులు మన్మోహన్, సత్య, నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు, పన్నాల రాఘవరెడ్డి, నకిరేకంటి ఏసుపాదం, గాజుల సుకన్యశ్రీనివాస్, యానాల లింగారెడ్డి, యాసా కరుణాకర్‌రెడ్డి,, నకిరేకంటి నరేందర్, ఉగ్గిడి శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యాసరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

513 మంది ఎంపిక

నకిరేకల్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో 2200ల పైచిలుకు నిరుద్యోగులు వివిధ ఉద్యోగాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొత్తం 67 కంపెనీల ప్రతినిధులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూ నిర్వహించి 513 మందిని ఎంపిక చేశారు. మరో 800 మందిని ఆయా కంపెనీల్లో ఉద్యోగాల కోసం రిఫర్ చేశారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే వేముల వీరేశం ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.

భూసేకరణ నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలో 396, 418 సర్వే నంబర్‌లలోని అసైన్డ్, పట్టా భూముల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయవద్దంటూ భూములు కోల్పోతున్న బాధితులు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. విలువైన భూములను ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు చేసిన ప్రణాళికలు నిలిపివేయాలని, భూసేకరణ జీఓ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో భూపోరాట సమితి అధ్యక్షుడు అంశల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, సామ రాంరెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, అర్రూరి శివ, పోలగోని శివప్రసాద్, అర్రూరి వెంకటేశ్వర్లు, శ్రీశైలం పాల్గొన్నారు.

లేఖానంద స్వామి మరణం తీరని లోటు



నివాళులర్పిస్తున్న కవులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండకు చెందిన ప్రముఖ కవి, రచయిత, నటుడు డాక్టర్ లింగనబోయిన లేఖానంద స్వామి మరణం సాహిత్య కళారంగాలకు తీరని లోటని ప్రముఖ చరిత్రకారులు డి సూర్యకుమార్ అన్నారు. ఆదివారం నల్లగొండలోని టీఎన్జీఓ భవన్‌లో జరిగిన లేఖానంద స్వామి సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో చరిత్ర సంఘం ఏర్పాటు చేసి చరిత్రకారులకు ఒక స్ఫూర్తిని కలిగించారన్నారు. భిక్షకకుంట్ల సామాజిక జీవనం, నల్లగొండ జిల్లా నాటక సమాజాల చరిత్ర వంటి వైవిధ్యమైన అంశాలపై పరిశోధన చేశారన్నారు. కోమలి కళా సమితి అధ్యక్షుడు బక్క పిచ్చయ్య మాట్లాడుతూ కోమలి కళా సమితికి జాతీయస్థాయిలో పేరు ప్రతిష్ఠలు రావడంలో లేఖానంద స్వామి కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో కవులు మేరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య, వేముల ఎల్లయ్య, మునాసు వెంకట్, పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,శీలం భద్రయ్య, సిలివేరు లింగమూర్తి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బోధనం నర్సిరెడ్డి, రఘుపతి, లక్ష్మి నరసింహారావు, జియల్ కుమార్, భాస్కర్ శ్రవణ్, డేవిడ్, డాక్టర్ చింతోజు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం

కనగల్: మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం వేద పండితులు కనులపండువగా నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తలంబ్రాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు ఆలయంలో నిత్యపూజలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాల అనంతరం బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో ఎంపీటీసీ ఎర్రమాద యశోదమ్మ మాజీ సర్పంచ్‌లు గోలి నర్సిరెడ్డి, గోలి జగాల్‌రెడ్డి, సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఇడుకుళ్ల రవీందర్, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుంకిరెడ్డి రవీందర్‌రెడ్డి, కేశవరెడ్డి, సింగం మల్లేష్, సింగం సత్తయ్య, నాగవెల్లి సైదులు, ఇడుకుల్ల వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కనగల్: పగిడిమర్రి గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణానికి హాజరైన భక్తులు

వైభవంగా లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం

కేతేపల్లి: మండలంలోని భీమారం గ్రామంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రాంభమయ్యాయి. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్థానిక ఆలయాల ప్రధాన అర్చకులు కల్యాణం నిర్వహించారు. గణపతి పూజ, మంటపారాధన పుణ్యవచనం, కంకణధారణ తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుపతమ్మ మాలధారణ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. సాయంత్రం దేవతామూర్తుల విగ్రహాలను ఎడ్లబండిపై ఉంచి గ్రామంలో ఊరేగించారు. వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వైస్ ఎంపీపీ పెదబొస్క మాధవి, మాజీ సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, బడుగుల కవితనరేందర్, ఎంపీటీసీ బడుగుల రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి: భీమారంలో లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నవగ్రహ, గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపన

చిట్యాల: మండలంలోని బొంగోనిచెర్వు గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం గణపతి, నవగ్రహాలు, జగత్‌కారిణి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, స్వస్తి వాచనం, వాస్తుపూజ హోమం వంటి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాల దాతలు వెలిమినేటి నర్సిరెడ్డి, పన్నాల నీరజ మహేందర్‌రెడ్డి, వెలిమినేటి సబితా, వెలిమినేటి బుచ్చిరెడ్డి, కళమ్మ, బొబ్బల స్వర్ణలత, వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ పూజారులు ప్రభాకర్‌శర్మ, రవిశర్మ, జయంత్‌శర్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్‌లను ఆలయ కమిటీ చైర్మన్ సామిడి సాయికుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పామిడి మోహన్‌రెడ్డి, ఏనుగు గోపాల్‌రెడ్డి, సామ సత్తిరెడ్డి, తీగల శ్రీధర్‌రెడ్డి ఎపాల్గొన్నారు.



చిట్యాల: బొంగోనిచెర్వులో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఘనంగా గరుడ సేవ

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం మచ్చగిరి చార్యులు, వెంకటేశ్వరాచార్యులు, శుభం శర్మ ఆధ్వర్యంలో గరుడ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరీదేవి తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : గరుడ సేవలో పాల్గొన్న భక్తులు

క్లుప్తంగా

నేడు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

నల్లగొండ టూటౌన్: నీలగిరి మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం సోమవారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న సమావేశానికి పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

డివిజన్ అధ్యక్షుడిగా కురుపాటి గణేశ్

చండూరు : తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం చండూరు డివిజన్ అధ్యక్షుడిగా మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురుపాటి గణేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల మల్లేశం , అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్తుల జగన్ ఆదేశాలు జారీ చేశారు.

'సంఘమిత్ర' నూతన పాలక మండలి ఎన్నిక



సంఘం రామకృష్ణను సన్మానిస్తున్న డైరెక్టర్లు

నల్లగొండటౌన్: సంఘమిత్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలు ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగాయి. చైర్మన్‌గా సంఘం రామకృష్ణ, వైస్ చైర్మన్లుగా సన్నిదానం చక్రపాణి, ఎండీ. షరీఫ్‌లను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పున్న చండికేశ్వర్, కొంగరి భిక్షం, గజ్జల వెంకటేశ్వర్లు, గుండ్ల అంజిరెడ్డి, బండ్ల భిక్షంరెడ్డి, ఎర్రమల్ల లక్ష్మినర్సు, చెరిపల్లి పద్మ, వీరవెల్లి భవాని, కోఆప్షన్ సభ్యులుగా జెల్లా శ్రీశైలం, అద్దంకి లక్ష్మయ్యలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ జి.శ్రీనివాస్ వ్యవహరించారు. ప్రమాణ స్వీకారం చేసి చైర్మన్ రామకృష్ణను నూతన పాలక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షుడిగా సత్యనారాయణ

చిట్యాల: పట్టణానికి చెందిన పోలెపల్లి సత్యనారాయణను ఎమ్మార్పీఎస్ టీఎస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం చిట్యాలలో సత్యనారాయణకు సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజి సైదులు, రాష్ట్ర నాయకులు కందుల సైదులు, మంద వెంకన్న నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పాల కృష్ణ, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న రేగట్టె

నార్కట్‌పల్లి: చెర్వుగట్టు గ్రామ పంచాయతీ పరిధిలో మత్స్యకార సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండమీది లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా వనం శంకర్, కోశాధికారిగా వనం రామలింగం, డైరెక్టర్లుగా వనం శంకర్, వనం రవి, కుక్కల నర్సింహ, వనం రాజు, వనం శోభన్‌బాబు, పిట్టల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ సన్మానించారు.

గోవులను తరలిస్తున్న వారిపై కేసు

రామగిరి(నల్లగొండ): గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని తిప్పర్తి పోలీసులు సీజ్ చేశారు. ఎస్ఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన సహనాజ్ ఖాన్ విజయవాడలో ఆవులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని కబేళాకు తరలిస్తుండగా డీసీఎం వాహనాన్ని ఆదివారం ఉదయం తెల్లవారుజామున తిప్పర్తి సెంటర్‌లో పోలీసులు పట్టుకున్నారు. 25 ఆవులు, 20 దూడలను చింతపల్లి గోశాలకు తరలించారు. అనుమతి లేకుండా ఆవులను తరలిస్తున్న యజమాని సహనాజ్‌ఖాన్, డీసీఎం డ్రైవర్ జీర్పుల రాకేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వరి చేల పరిశీలన

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం (ఒకటో వార్డు)లో రైతులు ఎట్టారెడ్డి, చొప్పరి మల్లయ్య, శేఖర్‌రెడ్డి సాగు చేసిన వరి చేలు నీరు లేక ఎండిపోవడంతో ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన వర్షాలు లేక భూగర్భ జలాలు పడిపోవడంతో బోర్లలో నీరు లేక వేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. పంటలు నష్టపోతున్న రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, శీలా రాజయ్య, గుండాల యాదయ్య, బొబ్బలి వెంకట్ రెడ్డి, గోకుల సత్తిరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చిట్యాల: పట్టణంలో సత్సంగ్ కేంద్రం ఆధ్వర్యంలో గమన్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి, జనహిత సేవా ట్రస్ట్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు గుండె సంబంధిత వ్యాధులతోపాటు ఈసీజీ, 2డి ఈకో పరీక్షలు, కంటి పరీక్షలు, ఆర్థోపెడిక్ పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. చంద్రశేఖర్ బాసూరి, డాక్టర్ సుజిత్ కుమార్ త్రిపాటి, అరుణ్ సాహూ, నందకిశోర్, దీపసుందర్ సింగ్ కృష్ణవేణమ్మ, మణికంఠ, తుల్జరాణి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సత్సంగ్ కేంద్రం సేవకులు బండారు జనార్దన్, బూరుగు కృష్ణయ్య, శీల రమేష్, బండారు సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

నల్లగొండ: విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని రాక్‌హిల్స్ కాలనీలో గల న్యూ జనరేషన్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేట్ పట్టాలు, బహుమతులను కౌన్సిలర్ ఖయ్యూం బేగ్, పాఠశాల చైర్మన్ ఏ జానకిరామ్ రెడ్డి, ఇన్‌చార్జ్ శ్వేత అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

వింతపక్షి లభ్యం



ఫారెస్ట్ అధికారికి పక్షిని అప్పగిస్తున్న ఏఎస్ఐ దేవసహాయం

కేతేపల్లి: కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామంలో అరుదైన పక్షి లభ్యమైంది. శ్రీవెంకటేశ్వరస్వామి తన వాహనంగా గరుడపక్షిని ఉపయోగించాడని పురాణాల్లో చెబుతుంటారు.అయితే గరుడ పక్షి రూపంలో ఉన్న ఓ వింత పక్షి ఆదివారం సాయంత్రం చీకటిగూడెం గ్రామంలో బస్టాండు సమీపంలో సంచరిస్తుండగా స్థానికులైన అంకటి నరేష్, వడ్డె నవీన్‌లు పట్టుకున్నారు. అనంతరం తాజామాజీ సర్పంచ్ కోట వెంకటేశ్వరావు సహకారంతో వింతపక్షిని రక్షణ నిమిత్తం కేతేపల్లి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం మిర్యాలగూడ ఫారెస్టు రేంజ్ అధికారులకు సమాచారం అందించిన పోలీసులు.. వింతపక్షిని వారికి అప్పగించారు.

కరపత్రాల ఆవిష్కరణ

కేతేపల్లి: మండలంలోని ఇనుపాముల గ్రామంలో గల శ్రీపచ్చల పార్వతి సోమేశ్వరస్వామి ఆలయంలో మార్చి 8, 9,10 తేదీల్లో నిర్వహించనున్న శివరాత్రి వేడుకల కరపత్రాలను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆదివారం నకిరేకల్‌లో ఆవిష్కరించారు. స్థానిక ఎంపీటీసీ బొజ్జ సుందర్, శివాలయ కమిటీ చైర్మన్ తిరుగుడు జితేందర్, గ్రామస్తులు బత్తుల దయాకర్‌రెడ్డి, కె.మహేందర్‌రెడ్డి, బి.సంజీవరెడ్డి, టి.సాగర్, బి.చలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

చండూరు : ఫీజులు చెల్లించలేదని ఇద్దరు విద్యార్థులను తరగతి గదిలో నిర్బంధించిన మునుగోడు మండల కేంద్రంలోని కైరళి పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని చండూరు భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన స్వామి తన ఇద్దరు పిల్లల ఫీజు రూ.48 వేలు చెల్లించినప్పటికీ బస్సు ఫీజు చెల్లించలేదని తరగతి గదిలో ఇద్దరు చిన్నారులను సాయంత్రం వరకు నిర్బంధించారని ఆరోపించారు.

కూలి రేట్లు పెంచాలని వినతి

నల్లగొండటౌన్: పవర్‌లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని కోరుతూ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం పవర్‌లూమ్ యజమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుపల్లి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య , జిల్లా అధ్యక్షుడు పెండెం రాములు, కార్యదర్శి పసునూరి యోగానందం, గంజి నాగరాజు, భద్రయ్య, బుచ్చిరాములు, గిరిబాబు, వెంకటేశం, సైదులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

కమిటీలను పూర్తి చేయాలి

నల్లగొండటౌన్: షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం పట్టణ, మండల, డివిజన్ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల మల్లేశం అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ యువజన సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ముందుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లపూడి జయపాల్, గౌరవ సలహాదారు దాసరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కత్తుల జగన్ కుమార్, మాతంగి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గడ్డం సహదేవ్, సహాయ కార్యదర్శి కత్తుల శోభన్, చింత యాదయ్య, మధు, అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల జగదీశ్ పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌కు సన్మానం

కేతేపల్లి: మండలంలోని ఇనుపాముల శివాలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తిరుగుడు జితేందర్‌యాదవ్‌ను అఖిల భారత యాదవసభ ఆధ్వర్యంలో ఆదివారం ఇనుపాములలో ఘనంగా సన్మానించారు. యాదవ మహాసభ మండల అధ్యక్షుడు వీరబోయిన గురుస్వామి, యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్యయాదవ్, తిరుగుడు రవి, జటంగి వీరాస్వామి, బయ్య ముత్తయ్య, జటంగి సైదులు, బొల్క వెంకన్న పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ: మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకుడు మునగాల వెంకటేశ్వర్‌రావు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట లపంగి నరసింహ, పగిళ్ల రమేష్, రంగినేని యాదగిరిరావు, కొండ మహేందర్, బండి హన్మంతు, పగిళ్ల నరసింహ, వెన్నమనేని అర్జున్‌రావు, శివచారి తదితరులు ఉన్నారు.

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 28 నుంచి మార్చి 1వ తేదీ వరకు చేపట్టనున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే

మర్రిగూడ: దామెరబీమనపల్లిలో ఆదివారం నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ వచ్చే రెండు నెలల్లో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ హారిక, సూపర్‌వైజర్ ఆర్.విజయ, జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, రాజేందర్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్, శ్రీకాంత్, ఏఎన్ఎంలు సరిత, మల్లేశ్వరి, ఆశా కార్యకర్తలు మంజులరాణి, భాగ్యమ్మ, జయమ్మ, విజయ, యాదమ్మ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




కట్టంగూర్: ఈదులూరులో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1988-1989 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు



నకిరేకల్: సమ్మేళనంలో పాల్గొన్న 1984-85 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు



శాలిగౌరారం : గురుజాలలో నాటి ఉపాధ్యాయులతో 1988-1989 విద్యా సంవత్సరం ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు



నార్కట్‌పల్లి : సమ్మేళనంలో పాల్గొన్న 1988-1989 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు